

శనిగరంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ఎమ్మెల్సీ, హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

కమలాపూర్, నవంబర్ 1: ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బత్తినివాని పల్లెలోని హనుమాన్ ఆలయంలో కౌశిక్‌రెడ్డి దంపతులు పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గోపాల్‌పూర్, శనిగరం, మాధన్నపేట, గూనిపర్తి గ్రామాల్లో ప్రచారం చేసిన ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చొరవతో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే శనిగరం మండలంతోపాటు డీబీఎం 24ఎ స్పారెస్పీ కాలువను వెడల్పు చేయించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత తనదేనని అన్నారు. శనిగరంలో పర్కాల – హుజురాబాద్ నాలుగు లేన్ల రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బీసీ బంధు చెక్కులు మంజూరు కాకుండా అడ్డుకున్నాడని ఆరోపించారు. ఈటలకు ఏడుసార్లు అవకాశం ఇచ్చినా అభివృద్ధి చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను సీఎం కేసీఆర్ తప్పకుండా నెరవేర్చుతారని తెలిపారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరిగి మహిళలను, వ్యాపారులను ఓటు అభ్యర్థించారు. కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి భారీగా జనం తరలిరావడంతో వీధులన్ని గులాబీ మయమయ్యాయి. రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈటల గెలిచి రెండేళ్లు అవుతున్న నియోజకవర్గానికి రాకుండా ముఖం చాటేశాడన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వం ఉన్న ఒక్క పైస తీసుకురాలేదని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ లక్షా30వేల ఉద్యోగాలు ఇచ్చారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో ఈటల చెప్పాలని డిమాండ్ చేశారు. హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గాల బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రిగా కేసీఆర్ డ్రైవర్‌గా ఉంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు డ్రైవర్లు (సీఎం)లేరన్నారు. డ్రైవర్లు లేని బీజేపీ, కాంగ్రెస్ బస్సు ఎక్కుతారో, డ్రైవర్ ఉన్న బీఆర్ఎస్ పార్టీ బస్సు ఎక్కుతారో ప్రజలు నిర్ణయించుకోవాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కరీంనగర్ జడ్పీ చైర్‌పర్సన్ విజయ, సర్పంచ్‌లు లడె గోపాల్, పింగిళి రవళి రంజిత్‌రెడ్డి, ఎంపీపీ తడక రాణి, జడ్పీటీసీ కల్యాణి, నాయకులు పింగిళి ప్రదీప్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో గణేశ్

# ఎన్నికల నియమావళి పాటించాలి

హనుమకొండ, నవంబర్ 1: ఎన్నికల నియమావళి అందరూ పాటించాలని డీఆర్వో గణేశ్ అన్నారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో లోకల్ కేబుల్స్, ఎఫ్‌ఎం చానల్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమాచారం ఎప్పటికప్పుడు మీడియాకు వివరించాలనే ఉద్దేశంతో కలెక్టరేట్‌తో మీడియా సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజూ ఎన్నికలకు సంబంధించిన అప్‌డేట్ ఇందులో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మీడియా సంస్థలు, లోకల్ కేబుల్, ఎఫ్‌ఎంలో ప్రసారమయ్యే కార్యక్రమాలను తప్పకుండా ఎంసీఎంసీ కమిటీ ద్వారా మీడియా సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతే ప్రసారం చేయాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే పోస్టులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ, సోషల్ మీడియా సెల్ రోజూ సమావేశం నిర్వహించాలని, రిపోర్ట్‌లను ఉన్నతాధికారులుకు పారదర్శకంగా పంపాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ సభ్యులు లక్ష్మణ్ కుమార్, దాసరి కృష్ణారెడ్డి, శ్రీధర్, భూపాల్, ఎన్ఐసీ అధికారి విజయ్ కుమార్, శ్రీధర్, అరుణ, శ్రీధర్, లోకల్ కేబుల్ ఎంఎస్‌వోలు, ఎఫ్‌ఎం చానల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు అండగా దాస్యం

- భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి
- కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి
- సంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా
- తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, చిత్రంలో నాగుర్ల

హనుమకొండ, నవంబర్ 1: తెలంగాణ ఉద్యమకారులకు పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అండగా నిలిచారని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేసులకు భయపడకుండా వినయ్ భాస్కర్ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా సీఎం కేసీఆర్‌తో ముందుకు సాగారని తెలిపారు. నాడు అసెంబ్లీపై నల్ల జెండా ఎగురవేసినందుకు వినయ్‌భాస్కర్‌పై పోలీస్ నిర్బంధం ఉన్నప్పటికీ ఉక్కు సంకల్పంతో ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఇలాంటి నాయకుడిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విద్యార్థులు, ఉద్యమకారులు, అన్నికులాలు, వర్గాలు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు అన్ని వర్గాలు నాలుగుసార్లు భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. పశ్చిమ నియోజక వర్గ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను మళ్లీ భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఉద్యమకారులందరూ కృషిచేయాలని కోరారు. పదేండ్లలో నగరాన్ని, పశ్చిమ నియోజకవర్గాన్ని గణనీయంగా అభివృద్ధి చేశారని తెలిపారు. అభివృద్ధిపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు. రూ.5వేల కోట్లతో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, భద్రకాళిబండ్, కాళోజీ కళాక్షేత్రం, జంక్షన్ల అభివృద్ధి, అనేక నాలాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని వివరించారు. అపార్ట్‌మెంట్ దర్శన్, కార్మిక మాసోత్సవాలు వంటి కార్యక్రమాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు.

### మోసపోతే.. గోస పడుతాం

సంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా అని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యమకారులందరూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. పదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించి ఇతర రాష్ట్రాలకు రోల్‌మాడల్‌గా నిలిచిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో హనుమకొండకు ప్రత్యేక స్థానం ఉందని, ఇక్కడున్న మేధావులు, అన్నివర్గాలు ఉద్యమంలో పాల్గొన్నాని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పిన మాటలు విని ఓటు వేసి మోసపోతే మనమే గోసపడతామని చెప్పారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఉద్యమకారులు జన్ను జకార్య, శోభన్‌బాబు, జనార్ధన్, ఉడుతల సారంగపాణి, నార్లగిరి రమేశ్, నయీముద్దీన్, ఖాజా సిరాజుద్దీన్, సల్వాజీ రవీందర్‌రావు, సిరిమల్ల సదానందం పాల్గొన్నారు.



గిర్మాజీపేట : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాజీపేట: బాపూజీనగర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

# అభివృద్ధికి పాటుపడేవారికే మద్దతునివ్వాలి

- దాస్యం గెలుపుకు ప్రతిఒక్కరూ సహకరించాలి
- కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్
- జోరుగా ఇంటింటా ప్రచారం



ఓటర్లకు పథకాలను వివరిస్తున్న కుడా చైర్మన్, కార్పొరేటర్

న్యూశాయంపేట, నవంబర్ 1: అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ రోల్ మాడల్ అని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం, అభివృద్ధికి పాటుపడేవారికే మద్దతునివ్వాలని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. గ్రేటర్ 31వ డివిజన్‌లోని జేసీబీ అడ్డా, నందిహిల్స్, దీన్‌దయాల్‌నగర్, జ్యోతిరావ్‌పూలే ఫేస్1, ఫేస్2 కాలనీల్లో బుధవారం కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, నియోజకవర్గంలో తొమ్మిదిన్నర ఏండ్లలో ఎవరూ ఉహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. వినయ్‌భాస్కర్‌ను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తారన్నారు. డివిజన్ ఎన్నికల బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోరిక రమేశ్, మాజీ కార్పొరేటర్లు మాడిశెట్టి శివశంకర్, వేల్పుల మోహన్‌రావు, డివిజన్ అధ్యక్షుడు ఆలకుంట్ల వెంకన్న, మాజీ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్, సీనియర్ నాయకులు జానకిరాములు, గుండు సదానందం, మామిండ్ల సురేశ్ పాల్గొన్నారు.

### 29వ డివిజన్‌లో..

గిర్మాజీపేట: అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి చీఫ్ విప్, బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని 29వ డివిజన్‌లో గులాబీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాపయ్యపేట చమన్‌లో సీనియర్ నాయకుడు రాచర్ల రాము, రఘునాథకాలనీలో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, 92 నంబర్ బూత్‌లో కల్పలతా సూపర్‌బజార్ వైస్‌చైర్మన్ ఎండీ షఫీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను గడపగడపకు వెళ్తూ ప్రజలకు వివరించారు. ప్రజాసంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. మాల్వే రాజు, ఉస్కే ముజీబ్, ఉండీ రఫీ, ఎస్కే రహమాన్, తహసీన్, ఎండీ జమీర్, ఎం అఖిల్, సాయిచరణ్, రుద్ర శ్రీనివాస్, ఇజ్జగిరి భీమరాజ్, గొర్రె కుమార్, మంద చంటి, మైదం కరుణాకర్, బిస్వాక శివకుమార్, వరుణ్, వెంకటప్రసాద్, ముత్యాల మహేందర్, మట్టెవాడ సారంగం, కోరె రమ్య, గొర్రె అరుణ్, మిద్దపాక ఆనంద్, ముప్పు సతీశ్, నక్క జ్యోతి, రాడపాక కుమార్, మహమ్మద్ జలీల్, వంగూరి వెంకటేశ్వర్లు, ఫర్దీన్, గౌస్, జన్ను ప్రవీణ్, రాచర్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

### 47, 62 డివిజన్లలో..

కాజీపేట: పట్టణంలోని 47, 62 డివిజన్లలోని బాపూజీనగర్, ఇంపీరియల్ కాలనీ, బూడిదగడ్డ, రెహమత్ నగర్, సోమిడి, పలు బూత్‌ల పరిధిలో గడపగడపకు బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు తిరుగుతూ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యంను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఫర్హాన్, పాలడుగుల శివకుమార్, మార్యాల కృష్ణ మాట్లాడుతూ పశ్చిమలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన వినయ్ భాస్కర్‌ను గెలిపించాలన్నారు. డివిజన్‌ల ఇన్‌చార్జిలు శిరుమల్ల దశరథం, సుంచు కృష్ణ, బస్వ యాదగిరి, సుంచు రఘు, కనుకరాజు, పాము రాజేశ్, శంకర్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, సాంబయ్య, నర్సింగరావు, రాజేందర్, ఉప్పల్ రావు, యాదగిరి, శ్రీధర్, కుమారస్వామి, ఇమ్రాన్, శుఖుర్, ఇమాం, షాఖుర్, చాణిక్య పాల్గొన్నారు.

### 4వ డివిజన్‌లో..

హనుమకొండ సిటీ: బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ అభ్యర్థి వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం 4వ డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పదేండ్లుగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను గడపగడపకు వివరించారు. డివిజన్ ఇన్‌చార్జి వీరగంటి రవీందర్, డివిజన్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్, బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.